ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

సాధారణ పరిపాలన విభాగ అధికారుల వైద్య ఖర్చులు - Lt Col M. అశోక్ బాబు, ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ప్రోటోకాల్) మరియు డైరెక్టర్ ఆఫ్ ప్రోటోకాల్, తన భార్య వైద్యం నిమిత్తం ఖర్చు పెట్టిన రూ. 1,06,025/- (రూపాయలు ఒక లక్ష ఆరు వేల ఇరవై ఐదు మాత్రమే) – ప్రతిపూర్తి – ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన(ఈ.ఎస్.టి.I) విభాగము

జీ.ఓ.ఆర్.టి సంఖ్య.379 తేది: 20.02.2019

ఈ క్రింది వాటిని పరిశీలించండి

1. జి.ఓ.ఎంఎస్.నం.74, హెచ్.ఎం.&ఎఫ్ డబ్ల్యు(కె.1) విభాగము , తేదీ.15.03.2005
2. డైరెక్టర్, ప్రోటోకాల్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నం. 1601/A1/DoP/2017-2, తేదీ.08.12.2018
3. సి.యి.ఓ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ లేఖ సంఖ్య. ఏపిఏంఆర్12581/ డాక్టర్ ఎన్.టి. ఆర్.వి.ఎస్.టి./ఈ.హెచ్. ఎస్/2017, తేదీ.06.11.2017.
4. ప్రభుత్వ యూ.ఓ.నోట్. నం. 46023/ఏ.ఆర్/2018-1, జీ.ఎ(ఏ.ఆర్ &టి.II) విభాగము, తేది.21.08.2018.

****

ఉత్తర్వు:

పై రెండవ నిర్దేశములోని లేఖ ప్రకారం శ్రీ యం. అశోక్ బాబు, డైరెక్టర్, ప్రోటోకాల్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్ వారు హైదరాబాద్ లోని గ్లోబల్ హాస్పిటల్స్ లో తన భార్య అయిన శ్రీమతి యం.రాగ రంజిత, "LEFT RENAL CALCULUS" కు తేదీ 24.7.2017 నుండి 25.7.2017 మధ్యకాలంలో పొందిన వైద్య చికిత్సకు సంబంధించిన రూ. 1,06,025/- (రూపాయలు ఒక లక్ష ఆరు వేల ఇరవై ఐదు మాత్రమే) బిల్లులను సి.యి.ఓ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారికి, పరిశీలన నిమిత్తమై పంపినప్పుడు సదరు బిల్లులను తనిఖీ చేసిన సి.యి.ఓ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారు, పరిశీలానానంతరము రూ. 21,783/- తిరిగి చెల్లించుటకు నిర్దేశము(3) ద్వారా అనుమతించామని తెలియచేసినారు. కాని, Lt Col M. అశోక్ బాబు, ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ప్రోటోకాల్) మరియు డైరెక్టర్ ఆఫ్ ప్రోటోకాల్, తన భార్య వైద్యం నిమిత్తం ఖర్చు పెట్టిన రూ. 1,06,025/- పూర్తి మొత్తాన్ని ప్రత్యేకమైన కేసుగా పరిగణించి తిరిగి చెల్లించడానికి అవసరమైన సడలింపు ఆదేశాలను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

2. నిశితంగా పరిశీలించిన తదుపరి, అమలు లో ఉన్న ఎ.పి.ఐ.ఎం.ఎ నియమ నిబంధనలు సడలిస్తూ, Lt Col M. అశోక్ బాబు, ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ప్రోటోకాల్) మరియు డైరెక్టర్ ఆఫ్ ప్రోటోకాల్ గారికి తన భార్య వైద్యం నిమిత్తం భరించిన వైద్య ఖర్చులు ప్రతిపూర్తిగ (reimbursement of medical expenses) రూ. 1,06,025/- (రూపాయలు ఒక లక్షల ఆరు వేల ఇరవై ఐదు మాత్రమే) ప్రభుత్వము ఇందుమూలంగా మంజూరు చేయడమైనది.

3. ప్రభుత్వం పై పేరాలో నిర్దేశించిన మొత్తము రూ. 1,06,025/- (రూపాయలు ఒక లక్షల ఆరు వేల ఇరవై ఐదు మాత్రమే) ను " MH.2052- సెక్రటేరియట్ జనరల్ సర్వీసెస్-MH(090) సెక్రటేరియట్-SH(04)జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్-(010)జీతాలు-(017)-మెడికల్ రి –ఇంబర్స్మెంట్" నుండి చెల్లించగలరు.

4. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్.ఎ) విభాగం పేరా 3 లో ప్రభుత్వము అనుమతించిన మొత్తమును -Lt Col M. అశోక్ బాబు, డైరెక్టర్ ఆఫ్ ప్రొటోకాల్ వారి యొక్క ఖాతా సంఖ్య 62284800579, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయనగరం బ్రాంచ్, I.F.S.కోడ్ -SBIN0020548 కు జమ చేయగలరు.

5. ఆర్థిక శాఖ జారీ చేసిన యు.ఓ.సంఖ్య. **FIN01-42028/255/2018-FMU-HM&FW-FINANCE** , తేదీ.08.02.2019, ననుసరించి, ఆర్థిక శాఖ ఆమోదంతో ఈ ఉతర్వులు జారీ చేయడమైనది .

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రిందివారికి
శ్రీ ఎంఅశోక్ బాబు ., అదనపు కార్యదర్శి .మరియు డైరెక్టర్ ప్రొటోకాల్ డైరెక్టర్ (ప్రోటోకాల్)
జి.ఎ. (క్లెయిమ్స్ A) డిపార్ట్మెంట్
సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయ శాఖ, వెలగపూడి
అకౌంటెంట్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.
ఎస్.ఎఫ్/ఎస్.సి

//ఉత్తర్వులమేరకు జారిచేయడమైనది //

విభాగపు అధికారి